నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి





మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

శుక్రవారం 19 ఏప్రిల్ 2024 పేజీలు 8


## అక్రమ వెంచర్లపైన చర్యలు తీసుకోవాలి

–టీసిపిఐ జిల్లా కార్యదర్శి చంద్రమోహన్ చారి



వివరాలు 4లో

### పట్టణ శ్రీ రామ కళామందిరంలో సీత రాములు కళ్యాణమహోత్సవం

## శ్రీరాముని జీవితం ఆదర్శనీయం..!

– పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు తూర్పు నిర్మల జగ్గారెడ్డి
– మున్సిపల్ చైర్ పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్



వివరాలు 5లో

### ప్రజాస్వామ్య దేశంలో

## ఓటు హక్కు వజ్రాయుధం

- ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి.
- ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లొంగరాదు.
- ఓటు విషయంలో బెదిరింపులు వస్తే స్థానిక పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేయాలి.
- ప్రచారాలకు అడ్డు పడరాదు.



వివరాలు 4లో

# నిఘానేత్రం గుడ్డిదైందా..?

- అసలు ఆ రాత్రి ఏం జరిగింది..?
- ఏ.పీ,డీ.జీ.పీ కార్యాలయ సూపర్డెంట్ దీ సహజ మరణమా..?
- లేక హత్యా..?
- ఇస్నాపూర్ పోలీస్ ఔట్ పోస్ట్ అతి సమీపంలో ఘటన..!
- విచారిస్తున్న పోలీసులు..!




సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; మంగళవారం ఉదయం సమయం..!ఇస్నాపూర్ చౌరస్తాలోని పోలీస్ ఔట్ పోస్ట్ కు అతి సమీపంలో ఓ వ్యక్తి అస్తవ్యస్తమైన దుస్తులతో స్పృహ లేని స్థితిలో పడి ఉన్నాడు. అయితే అక్కడ తిరుగుతున్న జనాలు ఎవరో వ్యక్తి బాగా మద్యం సేవించి స్పృహ తప్పి పడిపోయాడనుకొని ఎవరూ పట్టించుకోకుండా తమ దారిన తాము వెళ్తున్నారు.కొన్ని గంటలైనా అతని గురించి పట్టించుకున్న వారే లేరు.ఐతే చివరకు అక్కడికి చేరుకున్న స్థానిక పోలీసులు విచారించి అతను మృతి చెందినట్లు నిర్ధారించుకుని ముత్తంగి గ్రామ దత్తాత్రేయ కాలనీలో నివసించే ఆయన కుటుంబానికి సమాచారం అందించారు.

వివరాలు 3లో

## అందోల్‌లో రంగులు మారుతున్న రాజకీయం

- కాంగ్రెస్‌లోకి బీఆర్ఎస్ ముఖ్య నేతలు
- నేడు మున్సిపల్ చైర్మన్‌తో సహా కౌన్సిలర్ల చేరిక

## బీఆర్ఎస్‌కు గడ్డుకాలమే

అందోల్ మేజర్ న్యూస్ : అందోలు నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు గట్టిషాక్ తగలనుంది. ఇప్పటికే ఆ పార్టీని వీడుతున్న నాయకులు బీజేపీ, కాంగ్రెస్ పార్టీల్లో చేరారు. పార్టీని వీడుతున్న నాయకుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతున్నది. తాజాగా అందోలు?జోగిపేట మున్సిపల్ చైర్మన్ గూడెం మల్లయ్య, వైస్ చైర్మన్ డేవిడ్(ప్రవీణ్), 16వ వార్డు కౌన్సిలర్ పడిగె సుమిత్ర, జోగిపేట చేనేత సహకార సంఘం మాజీ చైర్మన్ పడిగె సత్యం, రాయికోడ్ జడ్పీటీసీ మల్లిఖార్జున్ పాటిల్‌తో పాటు మరికొందరు తాజా మాజీ సర్పంచ్‌లు, నాయకులు చేరుతున్నట్లు సమాచారం. వీరి చేరిక మరో ఒకటి, రెండు రోజుల్లో చేరేందుకు సిద్ధమైనట్లు తెలిసింది. ఎంపీ ఎన్నికల్లో మేజార్టీ సాధించాలని సూచిస్తూనే, బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్‌లోకి వస్తున్న నాయకుల్లో ఎవర్ని తీసుకుంటే పార్టీకి లాభం జరుగుతుందన్న అంశాలపై కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిప్రాయాలను తీసుకుంటున్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎవరైన కాంగ్రెస్‌లోకి వచ్చేందుకు సిద్దంగా ఉంటే నా దృష్టికి తీసుకురావాలంటూ మంత్రి సూచిస్తున్నారు.

**బీఆర్ఎస్‌కు గడ్డుకాలమే:**

ఎంపీ ఎన్నికల వేళ బీఆర్ఎస్ పార్టీకి నాయకుల జంపింగ్‌లు తలనొప్పిగా మారాయి. బీఆర్ఎస్ పార్టీ అధికారాన్ని కోల్పోయి నాలుగు మాసాల్లోనే అ పార్టీ నేతలు బీజేపీ, కాంగ్రెస్ పార్టీల వైపు చూస్తున్నారు. ఒక్కోక్కరుగా బీఆర్ఎస్ పార్టీ నుంచి జారుకుంటూ, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల్లో చేరుతున్నారు. ఇటీవల బీజేపీలోకి జోగిపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గంగా జోగినాథ్ చేరగా, మరో ముగ్గురు కౌన్సిలర్‌లు బీజేపీలో చేరేందుకు సిద్ధమవుతున్నారు. బీఆర్ఎస్ పార్టీ నేతలు పార్టీని వీడుతుండడం ఆ పార్టీ ముఖ్యనేతలకు తలనొప్పిగా మారింది. రెండు రోజుల క్రితం నియోజకవర్గ అత్మగౌరవ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీటీ సీ డి.వీరభద్రరావు బీఆర్ఎస్ పార్టీని వీడుతున్న విషయాన్ని తెలుసుకున్న మాజీ మంత్రి హరీష్‌రావు జోగిపేటలోని ఆయన నివాసానికి వెళ్లి బుజ్జగించడంతో ఆయన పార్టీని వీడకుండా ప్రస్తుతం ఉన్నారు.

## కలెక్టర్‌లో హెల్ప్ డెక్స్ ఏర్పాటు

### ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ప్రత్యేక బ్యాంకు కథ తెరవాలి
### : ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ క్రాంతి వల్లూరు

సంగారెడ్డి మెజార్ న్యూస్ ప్రతినిధి ; పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఈ రోజు నుండి నామినేషన్ దాఖలు ప్రక్రియ మొదలు అయింది. అభ్యర్థుల కోసం కలెక్టరేట్లో ప్రత్యేకంగా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి క్రాంతి వల్లూరు తెలిపారు.

వివరాలు 3లో



## నిబంధనలకు విరుద్ధంగా తరగతులు నడుపుతున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ఇంటర్మీడియట్ బోర్డు నిబంధనలకు విరుద్ధంగా వేసవికాలంలో తరగతులను నిర్వహిస్తున్న కార్పొరేట్ , ప్రైవేట్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు గడ్డం శ్యామ్ ,ప్రధాన కార్యదర్శి శ్రీను డిమాండ్ చేశారు. గురువారం పీడీఎస్ యు గ్రేటర్ హైదరాబాద్ కమిటీ ఆధ్వర్యంలో మార్క్స్ భవన్ లో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా పిడిఎస్ యు జిల్లా అద్యక్షులు గడ్డం శ్యామ్ మాట్లాడుతూ.. ఇంటర్ బోర్డు మార్చి 31 నుంచి ఇంటర్ కళాశాలకు వేసవికాల సెలవులు ఇచ్చిందని తెలిపారు. కానీ కార్పొరేట్ , ప్రైవేట్ కళాశాలలు జెఈఈ,నీట్, ఎంసెట్ పేర విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఇంటర్ విద్య శ్రీచైతన్య, నారాయణ విద్యా సంస్థలు అడుగు పెట్టాక రోజుకు 16 నుంచి 18 గంటలు చదువు పేరిట విద్యార్థులను హింసిస్తున్నారు. ఈ విధానాన్ని తట్టుకోలేక ప్రతి అకడమిక్ ఇయర్ లో పదుల సంఖ్యలో విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నరని అవేదన వ్యక్తం చేశారు. దీనికి తోడు వేసవిలోను తరగతులు నిర్వహిస్తుండడంతో విద్యార్థుల్లో మానసికంగా ఇబ్బందులూ తలెత్తే ప్రమాదం ఉందని అన్నారు. తమ పిల్లలు బాగా చదవాలనే తల్లిదండ్రులు కోరికలు ఆసరాగా చేసుకొని స్పెషల్ క్లాస్ లు , రకరకాల పేర్లతో తల్లిదండ్రులను మభ్యపెట్టుతూ లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. అదే విధంగా కనీసం పదిఫలితాలు రాకున్నా బోర్డు అనుమతి లేకున్నా ఇంటర్ అడ్మిషన్స్ చేస్తున్నారని పేర్కొన్నారు. తక్షణమే బోర్డు నిబంధనలకు విరుద్ధంగా తరగతులు నిర్వహిస్తూ, అక్రమంగా ఇంటర్ అడ్మిషన్స్ చేస్తున్నా విద్యాసంస్థలపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో గ్రేటర్ హైదరాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి గౌతం,విద్యానగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి ఆసిఫ్ లు పాల్గొన్నారు

# నిబంధనలకు పాతర... అక్రమ నిర్మాణాల జాతర

**మొదటి పేజీ తరువాయి :**అక్రమ నిర్మాణాలు జోరందుకున్నాయి. అయితే ఈ డివిజన్లో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మించేవి కొన్ని బవంతులైతే రెసిడెన్షియల్ ప్లాన్ అని చెప్పి కమర్షియల్ బిల్డింగ్లు కట్టే వారితో పాటు తప్పుడు ప్లాన్లతో ఇల్లు నిర్మించేవాళ్లు ఇక్కడ ఎక్కువగా ఉన్నారు. ఇక్కడ టౌన్ ప్లానింగ్ అధికారులు ముడుపుల మత్తులో జిహెచ్ఎంసి నియమ నిబంధనలకు పాతరవేస్తూ అక్రమ భవన నిర్మాణదారులకు తమదైన శైలిలో అండదండలు అందిస్తున్నారు. కూకట్ పల్లి సర్కిల్లో టౌన్ ప్లానింగ్ టిపిఎస్ జిహెచ్ఎంసి ఆదాయానికి స్వయంగా గండి కొడుతున్నారు. ఉన్నతాధికారుల సహకారంతో ఈయన మరింత రెచ్చిపోతున్నారు. టిపిఎస్ ఆడింది ఆట పాడిందే పాటగా మారింది. కూకట్ పల్లి సర్కిల్లో టౌన్ ప్లానింగ్ ఏసీపీ స్థాయి అధికారి ఉన్న లేనట్లుగా ఉంది. కూకట్పల్లి టౌన్ ప్లానింగ్ టిపిఎస్ బరితెగిస్తూ జిహెచ్ఎంసి నియమ నిబంధనలకు తూట్లు పొడుస్తు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ దండిగా జేబులో నింపుకుంటున్నారని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. టిపిఎస్ ఆఫీసు నుంచి బయటికి అడుగుపెడితే జేబులో నిండేందుకు వెనక్కి తిరిగే వెళ్లే వ్యక్తి కాదని అతనిపై పలువురు ఆరోపణలు గుప్పిస్తున్నారు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి కమిషనర్ , అవినీతి నిరోధక శాఖ, విజిలెన్స్ అధికారులు దృష్టిపెట్టి అక్రమ నిర్మాణాలు అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## పదవులతో సంబంధం లేకుండా

# ప్రజల్లో ఉండే నాయకుడు రాగిడి లక్ష్మారెడ్డి

**మొదటి పేజీ తరువాయి :**అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులు మన ప్రాంతానికి చెందినవారే కాదని, ఇక మన సమస్యలు ఎట్ల తెలుస్తాయి, ఎట్లా పరిష్కరిస్తారని ప్రశ్నించారు. పార్లమెంట్లో తెలంగాణ గొంతుకై నిలిచేందుకు మన అభ్యర్థి మన అభివృాఎద్ధిని కోరుకుంటూ ఎంపీగా రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరి, పాక్స్ డైరెక్టర్ పరిశే శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు విజయ రామ్ రెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్, ఇబ్రహీం, చెట్ల వెంకటేష్, మూసా ఖాన్, దిలీప్, బాబీ చౌదరి, బోయిని మహేష్, వీరన్న, లింగం, కరుణాకర్, మనీ, ఊర్మిళ, రమాదేవి, సాజిదా బేగం, శివ శెట్టి, శ్రీరామ్ నగర్ వాసులు ఏ. సింగారం మల్లేష్, అగ్రాస్ మహేష్, సుజాత, సతీష్ గౌడ్, ఎం.మహేష్, మల్లారెడ్డి, ఎన్టీఆర్ నగర్ వాసులు దూలప్ప, శివకుమార్, నర్సింగ్ యాదవ్, కృాఎష్ణ, శివారెడ్డి, వీరాచారి, బేకరీ గడ్డ వాసులు మౌలానా, ఖలీల్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీది స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీ పాఠశాలలో ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు





కొండాపూర్,మేజర్ న్యూస్ : కొండాపూర్ శ్రీరామ్ నగర్ కాలనీ శ్రీది స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీ పాఠశాలలో శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ప్రైమరీ విద్యార్థి విద్యార్థిని వేషధారణలో అలరించారు .5, తరగతి విద్యార్థిని సీతాదేవిగా జల్లే,ప్రసిని , రాముడి గా టి, ధ్రువన్ తేజ్, లక్ష్మణునిగా వి, వర్షిత్ , హనుమంతుడిగా 4, తరగతి విద్యార్థి అఖిల్ పోషించి ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ భావన మాట్లాడుతూ ముం దుగా విద్యార్థులను అభినం దించారు. శ్రీరాముడు. పితృాఎవాక్య పరి పాల కుడిగా, ప్రజ లను బిడ్డల్లా పాలించిన రాజుగా, భార్య కోసం పరతపించిన భర్తగా, ఆదర్శ వంతమైన పురుష డిగా ఆయన అడుగు తీసి అడుగు వేస్తే అది ధర్మం, మరో అడుగు వేస్తే అది సత్యం . సాధారణ మానవు డిలా జన్మించి..చివరకు మానవు డిలానే అవతారాన్ని పరిసమాప్తి చేశాడు. అందుకే రాముడి ప్రతి అడుగు ఆదర్శంరాముడే ఆదర్శ పురుష డుఅని విద్యార్థిని, విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కామేశ్వరి, శ్రీదేవి, కిషన్, తదితరులు పాల్గొన్నారు,

## శ్రీరామ లింగేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి శ్రీరామ లింగేశ్వరాలయంలో శ్రీరామనవమి సందర్భంగా సీతారామ కళ్యాణం వేదపండితుల నడుమ వేదం మంత్రాల ఉచ్చారణలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామలింగేశ్వరాలయ వ్యవస్థాపకులు నోముల ప్రకాష్ మాట్లాడుతూ సుమారు నాలుగు వేలమంది ఈ కళ్యాణంలో పాల్గొన్నారని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని అనంతరం భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక బీఆర్ఎస్ ఎమ్మెల్యే పద్మారావు, స్థానిక కార్పొరేటర్, స్థానిక నాయకులు, భక్తులు, బస్తీవాసులు పాల్గొన్నారు.

# శిక్షణ తరగతులకు గైర్హాజరు అయిన వారికి చట్టరీత్యా చర్యలు తప్పవు

### జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): పార్లమెంట్ ఎన్నికల విధులు కోసం నియమించబడిన అధికారుల శిక్షణ తరగతులకు గైర్హజరు అయిన వారి పై జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ కొరాడ ఝులిపించారు. శిక్షణ తరగతులకు గైర్హాజరు అయిన సిబ్బందిపై ఆర్ పి యాక్ట్ 1951 సెక్షన్ 134 ప్రకారం క్రిమినల్ కేసు (..155/24) నమోదు చేసినట్లు కమిషనర్ పేర్కొన్నారు.

**★క్రిమినల్ కేసు పెట్టిన కొంతమంది సిబ్బంది వివరాలు**

1) సయ్యద్ ఇలియాస్ అహమ్మద్, జూనియర్ అసిస్టెంట్, శాఖ, కమిషనర్, సహకార మరియు రిజిస్ట్రార్ కార్యాలయం,నాంపల్లి. 2) జి .రవి ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ఓ యు మెయిన్ క్యాంపస్, ఉస్మానియా యూనివర్సిటీ.
3) డా.జె. కృాఎష్ణయ్య, అసిస్టెంట్ ప్రొఫెసర్,ఓయూ ప్రధాన క్యాంపస్,యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ 4) మజీద్ ఖాన్, జూనియర్ అసిస్టెంట్, స్కూల్ ఎడ్జికేషన్ డిపార్ట్మెంట్ ,డి ఈ ఓ, హైదరాబాద్ 5) మీర్జా నసీర్ బేగ్ ,స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, స్కూల్ అసిస్టెంట్/ గణితం, గవర్నమెంట్ హై స్కూల్, ఖాజీపురా, డానికా బాగ్ రోడ్. 6) కె నాగరాజు, గ్రా, కమర్షియల్ టాక్స్ డిపార్ట్మెంట్ పంజాగుట్ట డివిజన్. 7) కె. మధు సూధన్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ ,కమర్షియల్ టాక్స్ డిపార్ట్మెంట్ పంజాగుట్ట డివిజన్ 8) సయ్యద్ అబ్దుల్లా జుబేర్,టీచర్,, బర్కాస్ బాయ్స్. 9) కె.మహేష్ ,జూనియర్ అసిస్టెంట్, , హజ్ కమిటీ 10) చిలివేరి శంతన్ కుమార్, సీనియర్ అసిస్టెంట్,రోడ్లు మరియు భవనాల శాఖ ఇంజనీర్–ఇన్–చీఫ్ (), ఎర్రమంజిల్ ఎన్నికల శిక్షణ తరగతులకు గైర్హాజరు అయిన వారికి ఈ నెల 20 వ తారీకున మరలా శిక్షణ తరగతులు నిర్వహించటం జరుగుతంది. గైరాజరు అయిన వారిని ఎట్టి పరిస్తితుల్లో ఉపేక్షించేది లేదని కమిషనర్ హెచ్చ రించారు.

## ఎల్బీనగర్‌లో

# టిఆర్ఎస్ దుకాణం బంద్

**మొదటి పేజీ తరువాయి :**రెండింతల మెజారిటీ సునీత మహేందర్ రెడ్డి కి వచ్చేలా కృాఎషి చేస్తామన్నారు. నియోజకవర్గంలో 591 బూతులు పూర్తిస్థాయిలో పనిచేసేలా కార్యాచరణ రూపొందించినట్లు ఆయన తెలిపారు. సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ తాను గెలిస్తే కేంద్రం నుండి అత్యధిక నిధులు వెచ్చించి నియోజకవర్గంలో డ్రైనేజీ వ్యవస్థను పూర్తిస్థాయిలో మెరుగుపరుస్తానని హామీ ఇచ్చారు. ప్రచారంలో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని మహిళగా తెలిపారు.

## లంగర్‌హౌజ్ సంఘంలోని శ్రీసీతారాముల దేవాలయంను సందర్శించిన రాష్ట్ర శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః శ్రీరామ నవమి పండుగను పురస్కరించుకుని బుధవారం లంగర్‌హౌజ్ బాపూఘాట్ ప్రక్కనగల శ్రీరామచంద్రజీ మఠంలోగల శ్రీసీతారాముల దేవాలయంలో శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కళ్యాణ ఉత్సవానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్,డి.సి.సి. హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు రోహిన్‌రెడ్డి,మాజీ కార్పొరేటర్,కాంగ్రెస్ పార్టీ ఏస్సీ సెల్ మాజీ చైర్మన్ మిత్ర కృష్ణలు పాల్గొని శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని ఎంతో శ్రద్ధ భక్తితో తిలకించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ మఠాధిపతి రాహుల్ దాస్ మహరాజ్ ప్రత్యేకంగా రాష్ట్ర శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌రావును ఆశీర్వదించారు.

# 20న కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు నామినేషన్

- హాజరుకానున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి....
- నర్సాపూర్ నియోజకవర్గంలోని భారీగా కాంగ్రెస్ కార్యకర్తలు తరలిరావాలి
- నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ అవుల రాజిరెడ్డి



నర్సాపూర్ సూర్య మేజర్ న్యూస్ : నర్సాపూర్ ఈనెల 20వ తేదీన కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు జిల్లా కేంద్రమైన మెదక్ కలెక్టరేట్ కార్యాలయంలో నామినేషన్ వేయనున్నట్లు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి గురువారం నర్సాపూర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు నామినేషన్ దాఖలు సందర్భంగా మెదక్ లో ఉదయం 11 గంటలకు బారీ రోడ్ షో కార్యక్రమం ఉంటుందన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరవుతున్నట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమానికి నర్సాపూర్ నియోజకవర్గంలో నుంచి పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు ఈ కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ ఎన్నికల మహిళ ఇంఛార్జి సుజాత ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మల్లేశం నాయకులు శ్రీనివాస్ గుప్తా నరేందర్ రెడ్డి హబీబ్ ఖాన్ శ్రీనివాస్ గౌడ్ రిజ్వాన్ సుదర్శన్ గౌడ్ కరుణాకర్ రెడ్డి సయ్యద్ పాషా మల్లేష్ గౌడ్ మణిదీప్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# నకిలీ పత్రాలతో భూమి రిజిస్ట్రేషన్

రామచంద్రపురం మేజర్ న్యూస్ తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని కొల్లూరు గ్రామంలో నకిలీ డాక్యుమెంట్ సృష్టించి ఇతరులకు భూమి రిజిస్ట్రేషన్ చేసిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్న కొల్లూరు పోలీసులు బుధవారం మేం తరలించారు వివరాలు ప్రకారం హైదరాబాదులో నివాసముండే మనోజ్ కుమార్ జైన్ అనే వ్యాపారి కొల్లూర్ గ్రామంలోని సర్వేనెంబర్ 177లో 2.27 గుంటల భూమికి సంబంధించిన యజమానులు గతంలో భూమిని ఇతరులకు గ్రహించారు అయితే హానిలో మాత్రం భూ యజమాని పేరు మార్పు జరగపోవడంతో ఈ విషయం గ్రహించిన మనోహర్ కుమార్ జైన్ ఇదేవిధంగా భావించి పహానిలో పేర్లు మారుస్తున్నారని కుటుంబ సభ్యులతో కుమ్మక్కై నకిలీ డాక్యుమెంట్ సృష్టించి ఆ భూమిని 2006లో తన పేరు పైన రీసస్ చేయించుకున్నాడు అయితే ఏదైతే భూమిని రిజిస్ట్రేషన్ చేసుకున్నాడో ఆ భూమి రికార్డులో మాత్రమే ఉంది ఫిజికల్ గా లేదు డాక్యుమెంట్లు చూపించి 2023లో కామెడీ రియాల్టీ ప్రైవేట్ లిమిటెడ్ సమస్త కు అదే సర్వే నెంబర్లు లోని ఇతర భూమి హద్దుల్లో చూపించి విక్రయించాడు అయితే ఆ భూమిని కొనుగోలు చేసిన కమిటీ రియాల్టీ సంస్థ వారు మనోజ్ కుమార్ భూ హద్దుల ప్రకారం సుభాష్ గౌడ్ అనే వ్యక్తి సంబంధించిన భూమి చుట్టూ ప్రహరీ గోడ నిర్మించారు ఈ విషయం తెలుసుకున్న సుభాష్ గౌడ్ కొల్లూరు పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేశారు కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణలో భాగంగా మనోజ్ కుమార్ జై ని అదుపులోకి తీసుకొని వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు రిమాండ్ కు తరలించారు ఇదిలా ఉంటే ఎవరైతే లేని హద్దులు చూపించిన ఉన్న హద్దులు కాకుండా మరొకరిని అదులు చూపించిన చట్ట ప్రకారం శిక్షహారులని ఇన్స్పెక్టర్ తెలిపారు

# గ్రామ గ్రామాలలో ఇంటింటికి బిజెపి ప్రచారం నిర్వహించిన నాయకులు



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : పెద్ద శంకరంపేట మండల పరిధిలోని కమలాపూర్ మూసాపేట్ బూరుగుపల్లి కోలపల్లి ఇసుక పాయల తండ.. కట్టెల వెంకటాపురం మండల కేంద్రమైన పెద్ద శంకరంపేట లో గురువారం పేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ బిజెపి నాయకులు కరపత్రాలు ఇస్తూ ప్రచారం నిర్వహించారు.. గత పది సంవత్సరాల కాలంలో ప్రధానమంత్రి మోడీ హయాంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు వివరిస్తూ మరోసారి బిజెపిని గెలిపించాలని ప్రచారం నిర్వహిస్తున్నారు.. జహీరాబాద్ నియోజకవర్గం పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బీబీ పాటిల్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు శ్రవణ్ కుమార్ గంగారెడ్డి రాజు బాబు నాయక్.. సుభాష్ .. భాను.. శ్రీహరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు...

# పుల్కల్ మండల పరిధిలోని గ్రామాలలో ఘనంగా సీతారాముల కళ్యాణం





మేజర్ న్యూస్ పుల్కల్; మండల కేంద్రం పుల్కల్ లో, పెద్దారెడ్డిపేటలో ముదిమాణిక్యం లో శ్రీ సీతారాముల మందిరంలో శ్రీ రామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణం సీతారామ అలయ కమిటి అధ్వర్యంలోఘనంగా నిర్వహించారు. వేద బ్రహ్మణులు స్వామివారి అభిషేకం, నిర్వహించారు. పెద్ద రెడ్డి పేట లో ఉత్సవ మూర్తులకు ఆలయ చైర్మన్ అనంతం దంపతులతో పాటు 15మంది దంపతులలు సామూహికంగా పాల్గొని కళ్యాణం జరిపించారు. కళ్యాణానికి వచ్చిన భక్తులకు రమేష్ బస్వరాజ్ అధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఉత్సవ విగ్రహాలకు ప్రదాన వీధులలో పల్లకి సేవ నిర్వహించారు. ముదిమాణిక్యంలో శ్రీరాముల వారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దుర్గారెడ్డి, పెద్దరెడ్డిపేటలో, యాదగిరిరెడ్డి, పుల్లయ్యగారి సుభాస్ చందర్, తలారి అంజయ్య, పుల్కల్ మాజీ ఉపసర్పంచ్ మన్న విట్టల్ , మాణిక్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నిఘానేత్రం గుడ్డిదైందా..?

- అసలు ఆ రాత్రి ఏం జరిగింది..?
- ఏ.పీ.డీ.జీ.పీ కార్యాలయ సూపర్డెంట్ దీ సహజ మరణమా..?

మొదటిపేజీ తరువాయి...

అప్పటివరకు అతనేవరో ఒ సామాన్య వ్యక్తి అనుకున్నా పోలీసులు ఒక్కసారిగా ఆశ్చర్యానికి గురయ్యారు.మృతి చెందింది అంధ్రప్రదేశ్ రాష్ట డి.జి.పి కార్యాలయ సూపర్డెంట్ గా విధులు నిర్వహిస్తున్న ఆర్.అనిల్ కుమార్ గా గుర్తించి పోస్టుమార్టంకు తరలించారు.

## అసలు ఆ రాత్రి ఏం జరిగింది..?

మృతుడు అనిల్ కుమార్ ను సోమవారం రాత్రి ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు సోమవారం అర్ధరాత్రి ఇస్నాపూర్ చౌరస్తా కి తీసుకువచ్చి పారవేసి వెల్లినట్లు అనుమానం వ్యక్తం అవుతుంది.ఐతే మృతునికి గుర్తుతెలియని వ్యక్తులు బాగా మద్యం తాగిపించి హత్య చేసినట్లు మృతుని బంధువులు ఆరోపిస్తున్నారు.24 గంటలు రద్దీగా ఉండే ఇస్నాపూర్ చౌరస్తాలో అనిల్ కుమార్ ను పారవేసి దర్జాగా వెళ్ళిపోయినా ఎవరి దృష్టిలో పడకపోవడం అనుమానాస్పదంగా ఉందని ఆయన బంధువులు వాపోతున్నారు.

## నిఘానేత్రం గుడ్డిదైందా..?

ఇస్నాపూర్ చౌరస్తాలోని సీ.సీ కెమెరాల్లో దృశ్యాలను పరిశీలించాలనుకుంటే చౌరస్తాలోని సీ.సీ కెమెరాలు పనిచేయకపోవడం పెద్ద తలనొప్పిగా మారినట్లు తెలుస్తుంది..?పక్కనే ఉన్న ప్రార్థనా మందిరంలోని సీ.సీ కెమెరాల్లో దృశ్యాలను పరిశీలిస్తే అక్కడి దృశ్యాలను ప్రార్థన మందిరం సీ.సీ కెమెరాల్లో రికార్డు కానట్లు తెలుస్తుంది..?అయితే గతంలో మెదక్ జిల్లా ఎస్పీగా పని చేసిన సుమతి స్థానిక పరిశ్రమల వారి ప్రోత్సాహంతో కోటి రూపాయలతో లింగంపల్లి చౌరస్తా నుండి ఇస్నాపూర్ చౌరస్తా వరకు సీ.సీ కెమెరాలు ఏర్పాటు చేయించారు.అయితే కొన్ని రోజులు అవి సక్రమంగానే పనిచేసినా అనతి కాలంలో అవి నామమాత్రంగా నైనా పనిచేయకపోవడం వ్యవస్థలోని లోపాలను కళ్ళకు కట్టినట్లు చూపిస్తుంది.గత కొన్ని సంవత్సరాల క్రితం రామచంద్రపురం ముత్తూట్ ఫైనాన్స్ లో దోపిడి దొంగలు చోరీకి పాల్పడ్డ ఘటన పాఠకులకు విధితమే.అప్పట్లో సీ.సీ కెమెరాలు వ్యవస్థపై పెద్ద దుమారం లేసిన విషయం విధితమే.తర్వాతి కాలంలో సీ.సీ కెమెరాల వ్యవస్థను గాలికి వదిలేశారు.అయితే ఇప్పటి పరిస్థితుల్లో సీ.సీ కెమెరాల వ్యవస్థపై ఎంతో ఆధారపడి ఉన్నామన్న విషయం ప్రత్యేకంగా తెలపాల్సిన పనిలేదు.సీ.సీ కెమెరాల వ్యవస్థ ప్రతిష్టంగా ఉంటే ఎంతటి కేసైనా చిటికెలో పరిష్కారం అయ్యే అవకాశాలు ఉన్నాయి.కనుక అధికారులు అటువైపు దృష్టి సారించాల్సిన అవసరం ఎంతో ఉంది.ఇంతకీ అంధ్రప్రదేశ్ డీ.జీ.పీ కార్యాలయ సూపర్డెంట్ అనిల్ కుమార్ ది సహజ మరణమా..? లేక హత్య..?పోలీసుల విచారణలో తెలవాల్సి ఉంది.

# కలెక్టర్‌లో హెల్ప్ డెక్స్ ఏర్పాటు



మొదటిపేజీ తరువాయి...

కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు వినియోగించుకోవాలని కోరారు. హెల్ప్ డెస్కులలో నామినేషన్ దరఖాస్తులు ఉచితంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈనెల 18 నుండి 25వ తేదీ వరకు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరించనున్నట్లు తెలిపారు. 26వ తేదీన నామినేషన్ల పరిశీలన మధ్యాన్నం 3 గంటలవరకు జరపనున్నట్లు, విత్ డ్రా ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు కు చివరి తేదీ 29 అని తెలిపారు. మే 13వ తేదీన ఎన్నికలు జరగనున్నట్లు తెలిపారు. జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు జరుగును. పార్లమెంట్ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు ప్రత్యేక బ్యాంక్ ఖాతా తెరిచి నామినేషన్ దాఖలు సమయంలో ఖాతా వివరాలు సమర్పించాలని సూచించారు. ఎన్నికల ఖర్చులను ఈ బ్యాంకు ఖాతా నుండి అభ్యర్థులు నిర్వహించాలని సూచించారు. ఇతర వివరాలకు కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ను సంప్రదించి తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి/ కలెక్టర్ తెలిపారు.

# అక్రమ వెంచర్లపైన చర్యలు తీసుకోవాలి

**–టిసిపిఐ జిల్లా కార్యదర్శి చంద్రమోహన్ చారి**





సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట సంజీవని లేక్ సిటీ పేరుతో ఏర్పాటు చేసిన వెంచర్ పై చర్యలు తీసుకోవాలని టిసిపిఐ జిల్లా కార్యదర్శి చంద్రమోహన్ చారీ అన్నారు. గురువారం సదాశివపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో బహుజన స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ దప్పు రాజుతో కలిసి టీసీపీఐ జిల్లా కార్యదర్శి చంద్రమోహన్ చారీ మాట్లాడుతూ సదాశివపేటలో ఉబ చెరువు కింద సర్వే నంబర్ 399లో కట్ట మైసమ్మ గుడిని పూడిచివేస్తూ మినీ ట్యాంక్ బండ్ ను సైతం కూల్చి రోడ్డు వేసిన అధికారులు పట్టనట్లుగా వ్యవహరించడం చూస్తుంటే అధికారులు పనితీరు ఎలా ఉందో అర్థం అవుతుంది అన్నారు. ప్రభుత్వ అధికారులు మామూళ్లకు రాజకీయ వ్యక్తులకు తలొంగి గత ప్రభుత్వం అహ్లాదకరమైన ప్రజల కోసం ఏర్పాటుచేసిన మినీ ట్యాంక్ బండ్ ను సైతం కూల్చివేసిన వెంచర్ వేసిన అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. కలెక్టర్ ఉన్నతాధికారులు స్పందించి అక్రమంగా నిర్మించిన వెంచర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. మామూళ్లకు లొంగి అనుమతులు ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని టీసీపీఐ పార్టీ డిమాండ్ చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో టౌన్ కార్యదర్శి బాబా నగర్ శివ తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొన్న కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో రామచంద్రపురం పట్టణంలోని ఎస్.వి.ఆర్ గార్డెన్స్'లో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ తో కలిసి నిర్వహించిన సమావేశానికి మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావు ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి పాల్గొన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్ , వైస్ ఎంపీపీ రమేష్ , బొల్లారం మున్సిపల్ కౌన్సిలర్లు గోపాలమ్మ , రాధా , సుజాత , చంద్రయ్య , మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి , శ్రీకాంత్ రెడ్డి , కృష్ణ , మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు పి.లక్ష్మరెడ్డి , సంపత్ రెడ్డి , శ్రీధర్ రెడ్డి , కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి , మాజీ ఎంపీటీసీ రాజు , వెంకటయ్య , చక్రపాణి , మాజీ వార్డ్ మెంబర్ టి.భాస్కర్ , శంకర్ , జెక్కి , వెంకటేష్ , బషీర్ , ఇమ్రాన్ , శ్రీను , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు వజ్రాయుధం

- ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి.
- ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లొంగరాదు.
- ఓటు విషయంలో బెదిరింపులు వస్తె స్థానిక పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేయాలి.
- ప్రచారాలకు అడ్డు పడరాదు.

## సిపి అనురాద



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : లోక్ సభ ఎన్నికలలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సిపి అనురాధ గురువారం రోజున పత్రికా ప్రకటన లో సూచించారు . ఓటు వజ్రాయుధమని ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు ద్వారా ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవడంలో ఓటు యొక్క ప్రాధాన్యత చాలా గొప్పదని తెలిపారు. ఓటు హక్కును ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా నచ్చిన వ్యక్తి కి ఓటు వేసే ప్రశాంతమైన వాతావరణం కల్పిస్తామని తెలిపినారు. ఓటు విషయంలో ఎవరైనా బెదిరింపులకు పాలుపడితే వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలనీ, పోలీస్ కంట్రోల్ రూమ్ 8712667100 లేద డయల్ 100 కాల్ చేయాలని చేసి సూచించారు. మద్యానికి డబ్బులకు మరే ఇతర వస్తువులకు బానిసలు కావద్దని, నచ్చిన మెచ్చిన అభ్యర్థికి నిజాయితీగా, నిర్భయంగా ఓటు వేసి ఓటింగ్ శాతాన్ని పెంచాలని సూచించారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిపించడానికి అన్ని రకాల ప్రణాళికలు తయారు చేయడం జరిగిందన్నారు. గ్రామాలలో ఏ పార్టీ వారు వచ్చి ప్రచారం చేసిన అడ్డుకోవద్దని ప్రజాస్వామ్య దేశంలో ఎవరైనా ప్రచారం చేసుకోవచ్చుని నచ్చిన మెచ్చిన వ్యక్తికి ఓటు వేయండి కానీ ప్రచారాన్ని మాత్రం అడ్డుకోవద్దని అడ్డుకున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపినారు. క్రిటికల్ పోలింగ్ స్టేషన్లలో పారామిలటరీ దళాలతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపినారు. ఎన్నికల సంఘం ప్రవర్తన నియమావళి కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు. ఎన్నికలకు సంబంధించినఏదైనా ఫిర్యాదు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1950 కాల్ చేయాలని సూచించారు. భారత ఎన్నికల సంఘం నూతనంగా ప్రవేశ పెట్టిన సీ-విజిల్ యాప్ ఎన్నికల పోటీచేసే అభ్యర్థులు కానీ, అభ్యర్థులకు సంబంధించిన వ్యక్తులు కానీ ఓటు వెయ్యమని ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన, డబ్బులు ఆశ చూపి ప్రలోభ పెట్టినా, మద్యం డబ్బులు ఓటర్లకు సరఫరా చేసిన, ఎలాంటి నేరపూరిత చర్యలకు దిగిన, ఎన్నికల సంఘం నియమావళికి విరుద్ధంగా వ్యవహరించిన, అల్లర్లు, గొడవలకు పాల్పడిన వెంటనే గ్రామాల ప్రజలు యువకులు స్పందించి ఈ యాప్ మొబైల్ ప్లే స్టోర్ నుండి డౌన్లోడ్ చేసుకుని ఫోటోలు వీడియో ఓలు తీసి ఫిర్యాదు చేయాలని సూచించారు.

# ఎంపిగా గెలిపిస్తే నిస్వార్థంగా ప్రజాసేవ చేస్తా

**–ప్రజాశక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దొడ్ల వెంకట్**




సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : తెలంగాణ ప్రజాశక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దొడ్ల వెంకట్ పార్టీ తరపున నామినేషన్ వేశారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో తొలి నామినేషన్ వెయ్యడం సంతోషంగా ఉందని, ప్రజలు నిజాయితీగా ఓటు వేసి నన్ను గెలిపించి పార్లమెంట్ కు పంపిస్తే నిస్వార్థంగా సేవ చేస్తానని ఆయన అన్నారు. మూడు ప్రధాన పార్టీల నాయకులను నమ్మొద్దని వారు సమాజాన్ని దోచుకునే దొంగలని మండి పడ్డారు. ప్రజలు ఓటు వేసేముందు ఒక్కసారి ఆలోచి దొంగలని, సమాజ ద్రోహులను గెలిపించొద్దని వారు సమాజానికి పట్టిన చీడ పురుగులని విమర్శించారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల ఎంపి అభ్యర్థి సందీప్ పాటిల్ పార్టీ జిల్లా నాయకులు సంతోష్ పాటిల్ కార్యకర్తలు నాయకులు హాజరయ్యారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన బొల్లారంటౌన్ బిజెపి అధ్యక్షులు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్ :గత 20 సంవత్సరాలుగా బొల్లారం మున్సిపల్ లక్ష్మీ నగర్ కాలనీలో ప్రాంతంలో జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన ఉపేందర్ భార్య మంగళవారం సాయంత్రం మీనాక్షి దేవి (25) ఆత్మహత్య చేసుకొని చనిపోవడం జరిగింది. ఒక బాబు, ఐదేళ్ల పాప పిల్లలు అనాథ అయిపోయారు. మీనాక్షి దేవి తన భర్త ఉపేందర్ ఆటో నడుపుతూ ఉంటాడు ఇల్లు గడవడం చాలా కష్టంగా ఉండేది అంతక్రియలకు డబ్బు లేని పరిస్థితి విషయం తెలుసుకున్న బిజెపి బొల్లారం మున్సిపల్ అధ్యక్షుడు కేజేఆర్ అనంద్ కృష్ణారెడ్డి తన డబ్బులతో తానే కుటుంబ సభ్యుడిగా ఉండి అంత్యక్రియలు చేయించడం జరిగింది. కాలనీవాసులు ఆనంద్ కృష్ణారెడ్డి తో పేదవాళ్లు చనిపోతే ఒక దేవుడిగా వచ్చి ఆదుకుంటున్నావని అన్నారు. అనంద్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఒక మనిషికి ఒక మనిషికి సాయపడుతున్నాను మనమంతా కులాలు మతాలు ఏవైనా మనమంతా మనుషులం అనేది గుర్తుపెట్టుకోవాలి కష్టాలు ఉన్నప్పుడు ఆదుకోవాలి అదే మనిషి లక్షణం అని అన్నారు ఆనంద్ కృష్ణారెడ్డి.

# మహిళా సమ్మేళనానికి తరలిన నారీమణులు



పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్ : టేక్మాల్ మండలం పాల్వంచ గ్రామంలో బిబి పాటిల్ గెలుపు కోసం నిర్వహించిన మహిళా సమ్మేళనానికి పేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్ ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో నారీమణులు తరలి వెళ్లారు.. మండల బిజెపి నాయకులు శ్రావణ్ కుమార్ ఎర్ర శ్రీహరి బుగడాలకృష్ణ తదితరులు వెళ్లారు.

# నీలం మధు గెలుపే లక్ష్యంగా పనిచేయండి

- సిద్దిపేట కాంగ్రెస్ నియోజకవర్గ పూజల హరికృష్ణ పిలుపు.
- బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి భారీగా చేరికలు.



మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు గెలుపే లక్ష్యంగా మండలంలోని కార్యకర్తలు అందరు పనిచేయలని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ పిలుపునిచ్చారు, గురువారం నంగునూర్ మండల అధ్యక్షులు తప్పేట శంకర్ ఆధ్వర్యంలో మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిధులుగా పాల్గొని మాట్లాడారు.సర్వే సత్యనారాయణ తరువాత సిద్దిపేట లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ లేదు కావున ప్రతి కార్యకర్త ఒక సైనికునివలె పనిచేయాలన్నారు. పనిచేసి నీలం మధును గెలిపించాలన్నారు, బీసీ లలోని పెద కుటుంభం నుండి వచ్చిన ముదిరాజ్ బిడ్డ కు కాంగ్రెస్ ఎంపీ టికెట్ ఇవ్వడం కాంగ్రెస్ అధిష్టానం గొప్పతనం అని అన్నారు, పేద ప్రజలకోసం పనిచేసే నీలం మధును గెలిపించుకుంటే సిద్దిపేట నియోజకవర్గంన్ని అభివృద్ధి లోకి తీసుకపోవచ్చు అన్నారు, మెదక్ లోక్ సభ సిద్దిపేట నియోజకవర్గం ఎన్నికల బాధ్యులు మాకసూద్ మాట్లాడుతూ నంగునూర్ మండలం లోని కార్యకర్తల బాగా కష్టపడి పనిచేసి భారీ మెజారిటీ తెచ్చి ఎంపీ ని గెలిపించుకోవాలని కోరారు. ఎన్నికల తరువాత నీలం మధు 24 గంటలు కార్యకర్తలకు అందుబాటులో ఉంటాడని హామీ ఇచ్చారు, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి మాట్లాడుతూ పనిచేసిన ప్రతి కార్యకర్త కు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటు తగిన గుర్తింపు ఇస్తుందన్నారు. అనంతరం ఖాతా, ఘనపూర్, సిద్దన్నపేట, రాంపూర్, ధర్గాపల్లి గ్రామాలనుండి బిఆర్ ఎస్ పార్టీ చెందిన కార్యకర్తలకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలో చేర్చుకున్నారు. ఈ కార్యక్రమం లో బ్లాక్ అధ్యక్షులు అచ్చిన సత్తయ్య,యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పూజల గోపి కృష్ణ, యువజన కాంగ్రెస్ నియోజకవర్గం అధ్యక్షులు వాహబ్,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్, మంద పాండు,ఎంగందుల యాదగిరి,మహిళ కాంగ్రెస్ జిల్లా నాయకురాలు జహీదా భేగాం, బీసీ సెల్ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు రాగుల కృష్ణ, నాయకులు చెలికాని యాదగిరి,రంగు అశోక్,యాదగిరి,గినేపల్లి శివ,ముస్త్యాల యాదగిరి,మ్యాకల భాస్కర్, చల్ల శ్రీనివాస్ రెడ్డి, ఆరెపల్లి సురేష్, బిక్షపతి, బోనాల ఇస్తరి, రాజిరెడ్డి, ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆన్ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి ప్రచారం

-మార్కెట్లో ప్రచారంలో పాల్గొన్న గుర్రపు మశ్చేందర్



పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ : ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి గుర్రపు మశ్చేందర్ గురువారం పెద్దశంకరంపేట మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా గురువారం పెద్దశంకరంపేటలో సంత కావడంతో ఓటర్లను సింహం గుర్తుకే ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. ప్రచార వాహనంపై నుండి ప్రజలకు ఓటేసి గెలిపిస్తే ఈ జహీరాబాద్ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేస్తానని, పరిశ్రమలు, యువతకు ఉపాధి, రైతులకు భరోసా కల్పిస్తానన్నారు. గత పదేళ్లుగా ఎంపీ బీబీ. పాటిల్, మాజీ ఎంపీ సురేష్ షెట్కార్లు ఈ ప్రాంతానికి ఏమీ చేయలేదని, ప్రజలు తనకు ఒక అవకాశం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో వారి వెంట నాయకులు తదితరులున్నారు.

# లోక్ సభ ఎన్నికల నిర్వహణకు జిల్లా యంత్రాంగం తో కలిసి పకడ్బందీ ఏర్పాట్లు

- ఆధునిక సాంకేతికత ఉపయోగించి ఎన్నికలు నిర్వహణ.
- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో కేంద్ర పారా మిలిటరీ దళాలతో పటిష్టమైన బందోబస్తు.
- పారదర్శకంగా నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించబడాలి.

## సిపి అనురాధ



సిద్దిపేట ప్రతినిధి,మేజర్ న్యూస్ : లోక్ సభ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ఎఫ్ఎస్టి (ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్స్)11, ఎస్ఎస్టి (స్టాటికల్ సర్వలెన్స్ టీమ్స్)-13, యంసిసి (మోడల్ కండక్ట్ కోడ్ టీమ్స్ )-26, బార్డర్ మరియు ఇతర చెక్పోస్టులు 08 ఏర్పాటు చేయడం జరిగిందని సిపి అనురాధ గురువారం రోజున పత్రికా ప్రకటన లో తెలిపారు.జిల్లాలో మొత్తం పోలింగ్ స్టేషన్ లు1009 కాగా వాటిలో క్రిటికల్ పోలింగ్ స్టేషన్ లు 151, నార్మల్ పోలింగ్ స్టేషన్ లు 858 ఉన్నాయన్నారు. పోలింగ్ లొకేషన్లలో 626, క్రిటికల్ పోలింగ్ లోకేషన్లు 64, నార్మల్ పోలింగ్ లొకేషన్ లు 526 ఉన్నట్లు తెలిపారు. వంటిమామిడి చౌరస్తా, జగదేవపూర్ పోలీస్ స్టేషన్ సమీపంలో, బేగంపేట పోలీస్ స్టేషన్ ఎదురుగా , భూంపల్లి అక్బర్ పేట చౌరస్తా, అనంతసాగర్ గ్రామ శివారు , జక్కాపూర్ గ్రామ శివారు, అక్కన్నపేట గ్రామ శివారు, ముస్త్యాల గ్రామ శివారులలో పోలిస్ చెక్ పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. స్టాటికల్ సర్వేలెన్సు టీమ్స్ చెక్ పోస్ట్ లు బస్వాపూర్ గ్రామ శివారు, నాగుల బండ గ్రామ శివారు, శిలాజీ నగర్ గ్రామ శివారు, ఐనాపూర్ గ్రామ శివారు లో ఉన్నాయని తెలిపారు. ప్రతి చెక్ పోస్ట్ వద్ద ఎస్ఐ, ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు, కేంద్ర బలగాలు సిఐఎస్ఎఫ్ తో 24బీ7 వాహనాల తనిఖీ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎన్ఫోర్స్మెంట్ వర్క్ ఈ నెల 18 వరకు 66,10,840/- సీజ్ చేయడం జరిగిందనీ, ఎక్సైజ్ కేసులు 113 లీటర్లు 1209 విలువ 6,19,111, నాన్ బెలబుల్ వారెంట్స్ 121 ఎగ్జిక్యూట్ చేయడం జరిగిందన్నారు. ప్రైవేటు వ్యక్తుల వద్ద ఉన్న 28 తుపాకులు డిపాజిట్ చేయడం జరిగిందనీ చెప్పారు. 97 కేసులు నమోదు చేసి 101 మందిని బైండోవర్ చేయడం జరిగిందన్నారు. ఫ్లాగ్ మార్చ్ పట్టణాలలో గ్రామాలలో చేయడం జరుగుతుందని చెప్పారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలపై 8 కేసులు నమోదు చేసి 8,209 కేజీల గంజాయి స్వాధీనం చేసుకోవడం జరిగిందనీ దాని విలువ 2,65,420 ఉందన్నారు. పిడిఎస్ రైస్ 21 కేసులు నమోదు చేయడం జరిగిందనీ దీని విలువ 8,80,005 ఉందన్నారు సిఐఎస్ఎఫ్ ఒక కంపెనీ 80 మంది వచ్చారు. త్వరలో కేంద్ర బలగాలు మరికొన్ని కంపెనీలు రానున్నాయనీ స్పష్టం చేశారు.

# వివాహ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



నిజాంపేట్ సూర్య న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం లోని నిజాంపేట్ మండల్ రామ్ రెడ్డి పెట్ గ్రామ శివాలయంలో గురువారం జరిగిన కోట సంగీత-దుర్గయ్య కుమారుడు అక్షయ్ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే డాక్టర్ పి.సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ ఎంపీటీసీ పండగ రెడ్డి రామ్ రెడ్డి పేట ఎంపిటిసి మన్నె కృష్ణ సాయి బాబా బంధుమిత్రులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దామోదర రాజనరసింహని మర్యాద పూర్వకంగా కలిసిన పులిమామిడి రాజు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : మర్యాదపూర్వకంగా సంగారెడ్డి పట్టణ మంత్రివర్యులు దామోదర రాజనరసిం సన్మానించారు. మంత్రి గారు పులిమామిడ తెలియజేశారు. రాబోయే పార్లమెంట్ ఎ మెజారిటీతో గెలిపించుకోవాలని వారు బలోపేతం చేయాలని, కాంగ్రెస్ పార్టీ తెలియపరచి ఓటర్లను చైతన్య పరచి కాం పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్ర నాయకులు రాగం అనిల్, గుణాకర్, చి మొదలగు వారు పాల్గొన్నారు.

# హనుమాన్ దేవాలయ నిర్మాణానికి పదివేల విరాళం అందజేత



నర్సాపూర్ సూర్య మేజర్ న్యూస్ : నర్సాపూర్ మండల పరిధిలోని ఆవంచ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ దేవాలయ నిర్మాణానికి గురువారం ఆవంచ గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ జక్కుల వెంకటేశం తన వంతు సహాయంగా పదివేల 111 రూపాయల విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ కరుణాకర్, ఎంపీటీసీ శోభ విజయకుమార్, గ్రామస్తులు మధుసూదన్ రెడ్డి, నాగులు, రత్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన ఎన్ఎస్ యుఐ హుస్నాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు సనత్ రెడ్డి



కోహెడ మేజర్ న్యూస్:మండలంలోని తీగలకుంటపల్లి గ్రామంలో ఎండ అధికంగా ఉండడంతో గ్రామ ప్రజలకు అలాగే రోడ్డుపై ప్రయాణించే వారికి దాహం తీర్చడానికి చలివేంద్రం ఎంతగానో ఉపయోగ పడుతుందని ఎన్ఎస్ యుఐ హుస్నాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు సనత్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలోఎన్ఎస్ యుఐ కోహెడ మండల అధ్యక్షుడు రంజిత్ రెడ్డి, సభ్యులు కార్తీక్,ఆదిత్య,ప్రశాంత్,వివేక్,అంజి,కిషోర్,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వయసుల వారికీ పెరుగుతున్న ఫ్యాటీ లివర్

- ఒకేచోట కూర్చుండిపోవడం వల్లే ఈ సమస్య,
- సమతుల ఆహారం, వ్యాయామం చాలా అవసరం,
- కిమ్స్ ఆస్పత్రి కాలేయ వైద్య నిపుణుడు డాక్టర్ సచిన్ డాగా,
- నేడు అంతర్జాతీయ కాలేయ దినోత్సవం



హైదరాబాద్, మేజర్ న్యూస్: ఇటీవలి కాలంలో ఎదుగుదల దశలో ఉన్న పిల్లలు, యువత, మధ్యవయసువారు.. ఇలా ప్రతి ఒక్క వయసు వారికీ ఫ్యాటీ లివర్ సమస్య ఎక్కువగా ఉంటోంది. ఇది ప్రధానంగా మన జీవనశైలి వల్లే వస్తుంది. చాలామంది ఫ్యాటీ లివర్ ఉన్నంత మాత్రాన ఏమవుతుం దని అడుగుతుం టారు. దాన్ని కేవలం గుర్తించి వదిలేయడం కాదని, భవిష్యత్తులో వచ్చే ఎన్నో సమస్యలకు అది సూచిక లాంటిదని కిమ్స్ ఆస్పత్రికి చెందిన ప్రముఖ కాలేయ వైద్య నిపుణు డు డాక్టర్ సచిన్ డాగా తెలిపారు. ఈ నెల 19న అంతర్జాతీయ కాలేయ దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడారు. ఫ్యాటీలివర్ ఉందంటే, మన శరీరంలో విపరీతం గా కొవ్వు పేరుకుపోతోందని అర్థం. మనకు మధుమేహం,లేదా కొలెస్టరాల్ పెరిగిపోతున్నా యని తెలుసుకోవాలి. వాటికి సంబంధించిన సమస్యలూ వస్తాయి. అంతేకాదు, ఫ్యాటీ లివర్ వల్ల కూడా కొన్ని ప్రమాదాలుంటాయి. దానివల్ల క్రమంగా స్టీటోహెపటైటిస్, సిరోసిస్ ఏర్పడి, చివరకు కాలేయం పూర్తిగా పాడైపోతుంది. కొన్ని కేసుల్లో ఫ్యాటీలివర్ నుంచి కాలేయ కేన్సర్ కూడా వస్తుంది. ఇంత తీవ్రమైన దుష్ప్రభావాలు ఉన్న ఈ ఫ్యాటీ లివర్ను మనం పూర్తిగా నివారించు కోవచ్చు, దాన్నుంచి బయటపడొచ్చు కూడా.దాని వల్ల కలిగే ప్రమాదాలు, బయటపడేందుకు, నివారించేందుకు ఉన్న మార్గాలు చాలానే ఉన్నాయి. కొవిడ్ తర్వాత చాలావరకు వర్క్ ఫ్రం హోం కారణంగా ఒకేచోట కూర్చుండిపోతున్నారు. గంటకు పైగా ఒకేచోట కూర్చున్నట్లు అనిపిస్తే వెంటనే లేచి, 10 నిమిషాలు అటూ ఇటూ నడవండి. బయటి ఆహారం తినడం పూర్తిగా మానేయండి. రోజూ రెండుపూటలా కలిపి 400–500 గ్రాముల కూరగాయలు అన్నంలో తప్పకుండా ఉండాలి. ప్రతి భోజనంలో 100–125 గ్రాముల పప్పు, సోయా, చోళే, రాజ్మా, మొలకలు, పల్లీలు..ఇలాంటివి ఉండాలి. లేదా రోజూ కోడిగుడ్లు, చేపలు లేదా ఉడకబెట్టిన చికెన్ తినచ్చు. రోజూ 25 గ్రాముల నెయ్యి తప్పకుండా తినాలి. వీటితోపాటు అన్నం లేదా రొట్టెలు, వేయించని ఏవైనా తినచ్చు. వేపుళ్లు, ఐస్క్రీంలు దాదావు పూర్తిగా మానేయాలి. రాత్ర భోజనం అయిన 16 గంటల తర్వాత ఏదైనా ఆహారం తీసుకుంటే బరువు తగ్గే అవకాశం ఎక్కువ. రోజూ 12వేల అడుగులు నడవాలి. ఇంటెర్మిటెంట్ ఫాస్టింగ్ వల్ల మన శరీరంలో ఫ్యాట్ మెటబాలిజం పెరుగుతుంది, క్యాలరీలు తీసుకోవడం తగ్గి, ఇన్సులిన్ మెరుగుపడుతుంది. గుండె కొట్టుకునే వేగం బాగుంటుంది, లిపిడ్ మెటబాలిజం బాగుంటుంది, పొట్టలో కొవ్వు తగ్గుతుంది, బీపీ తగ్గుతుంది. శరీరంలో వావు తగ్గడం వల్ల కీళ్ల నొప్పులు రాకుండా ఉంటాయి. ఇంటెర్మిటెంట్ ఫాస్టింగ్ వల్ల బరువు బాగా తగ్గకపోవచ్చు గానీ, నడుం చుట్టుకొలత తగ్గుతుంది. జ్ఞాపకశక్తి మెరుగవుతుంది. గుండె రక్తనాళాల్లో బ్లాకులు బాగా తగ్గుతాయి. అన్నం తిన్న 10–12 గంటల తర్వాత వ్యాయామం చేస్తే కాలేయం దగ్గర ఉన్న కొవ్వు కూడా కరిగిపోతుంది. అంతర్జాతీయ కాలేయ దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరం మనకు మనం ఒక ఒట్టు వేసుకోవాలి. కాలరీలు తగ్గించాలి, ప్రొటీన్లు తీసుకోవాలి, వ్యాయామం చేయాలి. శరీరానికి విశ్రాంతి ఇవ్వాలంటే కొంత శ్రమించడమే సరికొత్త మార్గం అని డాక్టర్ సచిన్ డాగా వివరించారు.

# సోమనాథ క్షేత్రంలో శ్రీశ్రీశ్రీ కాళికామాత విగ్రహ యంత్ర ప్రతిష్ఠ

వనస్థలిపురం,మేజర్న్యూస్ః వనస్థలిపురంలోని శ్రీ సోమనాథ క్షేత్రంలో ఈనెల 19వ తేదీ నుండి 21 వ తేదీ వరకు శ్రీశ్రీశ్రీ కాళికామాత విగ్రహ యంత్ర ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు క్షేత్ర కమిటి ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో భాగంగా 19వ తేదీ శుక్రవారం సాయంత్రం గణపతి పూజ, పుణ్యాహవాచనం, ప్రతిష్ట, సంకల్పం కార్యక్రమాలతో పాటు కళికామాత విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం, 20వ తేదీ శనివారం కాశీపీఠం పీఠాధీశ్వరులు పరమహంస పరివ్రాజకాచార్య శ్రీశ్రీశ్రీ శివనాగేంద్ర సరస్వతి మహా స్వామీజీ ఆధ్వర్యంలో ఉదయం సుప్రభాత సేవ, మంటప పూ, కళాన్యాస హోమం, మంటప దేవతా హోమం, చండీ హోమం, హారతి, మంత్ర పుష్పం, సాయంత్రం 6గంటల నుండి మండప పూజ, ధాన్యాదివాసం, వయాధి వాసం, పుష్పాధివాసం, ఫలాధివాసం, హారతి, మంత్ర పుష్పం, తీర్ద ప్రసాద వితరణ కార్యక్రమాలు జరుగుతాయని, 21వ తేదీ ఆదివారం జగన్మాత సేవలో శ్రీ రేణుకా రాజ రాజేశ్వరి పీఠాధీశ్వరులు శ్రీశ్రీశ్రీ మెళ్లూరి నవీన్ శర్మ పర్యవేక్షణలో విగ్రహ ప్రతిష్ట, పూజాది కార్యక్రమాలు జరుగుతాయని, పూజా కార్యక్రమాలలో పాల్గొన దలచిన భక్తులు 3 రోజుల ముందుగా కమిటి వారిని సంప్రదించాలని, భక్తులు సంప్రదాయ దుస్తులు ధరించాలని క్షేత్ర కమిటి సభ్యులు తెలిపారు. విగ్రహ ప్రతిష్ట అనంతరం మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని తెలియజేశారు.

# ఎల్బీనగర్‌లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కార్యాలయం ప్రారంభం



వనస్థలిపురం,మేజర్న్యూస్ః లోక్‌సభ ఎన్నికలను పురస్కరించుకొని మల్కాజ్‌గిరి పార్లమెంట్ పరిధిలోని ఎల్బీనగర్ నియోజకవర్గం ఎన్నికల కార్యాలయాన్ని గురువారం ఎల్బీనగర్ చౌరస్తాలో మల్కాజ్‌గిరి ఎంపి అభ్యర్థి పట్నం సునీత మహేందర్‌రెడ్డి తో కలిసి టి పిసిసి క్యాంపెయిన్ కమిటి చైర్మన్ మధు యాష్కి గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, రెడ్డు డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, పార్టీ నాయకులు జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్, మిద్దెల జితేందర్, దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, సామ రమణారెడ్డి, గజ్జి భాస్కర్ యాదవ్, కుట్ల నర్సింహ్మయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్‌కు పంపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్తపై ఉంది : కొలను హన్మంత్ రెడ్డి

నిజాంపేట్ మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ ఎంపీ పట్నం సునీతా మహేందర్ రెడ్డికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుంచి అత్యధిక మెజార్టీ అందించి పార్లమెంట్కు పంపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్తపై ఉందని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ 125 డివిజన్ మెట్రో ఫంక్షన్ హాల్ లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ అన్ని డివిజన్ల మైనారిటీ నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కూన శ్రీశైలం గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి భూపతి రెడ్డి, అన్ని డివిజన్ల మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ మే నెలలో జరగబోయే లోకసభ ఎన్నికల్లో మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.



# పద్య నాటకం తెలుగు వారి సొత్తు







వనస్థలిపురం,మేజర్న్యూస్ః పద్య నాటకం తెలుగు వారి సొత్తు అని పలువురు వక్తలు ఉద్ఘాటించారు. ఏప్రిల్ 17వ తేదీ బుధవారం అలకాపురి సాయిమందిర్ లో జరిగిన శ్రీ రామ నవమి వేడుకలలో భాగంగా శ్రీ చోడేశ్వరి నాట్య కళా మండలి వారు అలకాపురి పెద్ద పార్కులో ప్రదర్శించిన శ్రీ రామాంజనేయ యుద్ధం నాటికలోని యుద్ధ ఘట్టం సన్నివేశం ఆహుతులను ఎంతగానో అలరించింది. ఈ ప్రదర్శనలో శ్రీ రాముడుగా వల్లూరి శ్రీ హరిరావు, ఆంజనేయుడుగా తెలంగాణ కళా రత్న అవార్డు గ్రహీత మణిపాల్‌రెడ్డ, నారదుడుగా మరదాపు రామ్మోహన్‌రావులు నటించి తమ అద్భుత నటనతో ఆయా పాత్రలకు న్యాయం చేకూర్చారు. ప్రముఖ రంగ స్థల నటుడు మల్లాది వెంకటరమణ సహకారంతో నిర్వహించిన ఈ నాటక ప్రదర్శనకు ముందు మృదుల, మహిత్, ఆద్య, ఆఖ్యలు భక్తిగానంతో ప్రేక్షకులను ఓలలాడించగా ఆ చిరంజీవులను పొత్తూరి పొత్తూరి గిరిజాకుమారి, జ్యోతి సత్కరించారు. కార్యక్రమంలో భాగంగా జరిగిన సభలో కార్యక్రమంలో పాల్గొన వక్తలు ప్రసంగిస్తు రెండు తెలుగు రాష్ట్రాల్లో వీరేశలింగం పంతులు జయంతిని పురస్కరించుకొని తెలుగు నాటక రంగ దినోత్సవ సమావేశాలు జరుగుతున్న ఈ తరుణంలో ఈ నాటకం ప్రదర్శించటం ముదాహవం అని పేర్కొన్నారు. సాహితీకిరణం సంపాదకులు పొత్తూరి సుబ్బారావు శ్రీ రాముని పాత్రధారుని సత్కరించగా సాయి ట్రస్ట్ సభ్యులు పి.వి.జి.కె మూర్తి, వీరేందర్, శ్రీ మాన్ ఇతర నటీ నటులను, సంగీతాన్నందించిన డి.వి. శ్రీనివాస్, వీరబాబు, మేకప్ మాన్ బొంత శ్రీనివాస్‌రావులను సత్కరించారు.

# 'అంజనీ కుమారి'కి బంగారు నంది పురస్కారం ప్రదానం



ముషీరాబాద్,మేజర్న్యూస్ : శిఖరం ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో త్యాగరాయగానసభలో పీవీపీ అంజనీ కుమారి(తెలంగాణ సిటీ సివిల్ కోర్టు సీనియర్ సూపరింటెండెంట్)కి 'బంగారు నంది' పురస్కారాన్ని ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. తెలంగాణలోని పలు రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్, ఇతర స్టడీ ఓరియంటెడ్ మెటీరియల్ అందజేస్తూ ఎంతో సేవ చేస్తున్న అంజనీకుమారిని సంస్థ కీర్తించింది.రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు, కర్ణాటక లోని పాఠశాల విద్యార్థులకు కూడా అంజనీకుమారి సేవలను అందించడం గమనార్హమని వక్తలు పేర్కొన్నారు. కలాం విజన్ యువతేజం ట్రస్టు ఆధ్వర్యంలో తమ సేవలను అందిస్తున్నట్లు అంజనీ కుమారి తెలిపారు. బంగారు నంది పురస్కారం అందుకోవడం గర్వకారణంగా ఉందని అంజనీకుమారి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# హనుమాన్ జయంతిని శాంతియుతంగా నిర్వహిద్దాం: సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి



సోమాజిగూడ/మేజర్ న్యూస్:హనుమాన్ జయంతిని శాంతియుతంగా నిర్వహించుకుందామని హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి అభిప్రాయపడ్డారు. భాగ్యనగరంలో వైభవంగా జరిగే హనుమాన్ జయంతి (వీర హనుమాన్ విజయ యాత్ర) కార్యక్రమానికి బజరంగ్దళ్ సన్నాహాలు ప్రారంభించిందని, పోలీసులు కూడా రూట్ మ్యాప్ క్లియర్ చేయాలని బజరంగ్ దళ్ నేతలు పోలీసులను కోరారు. గురువారం సాయంత్రం నాలుగు గంటలకు బంజారాహిల్స్ లోని కమిషనరేట్ కార్యాలయంలో హైదరాబాద్ పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి గారిని కలిసి పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ శాంతియుతంగా కార్యక్రమాలు నిర్వహిద్దామన్నారు.కొంతమంది బజరంగ్దళ్ పేరును అటు ఇటుగా మార్చి ర్యాలీకి ఆటంకం కలిగించే విధంగా కుట్రలు చేస్తున్నారని, వారిని కట్టడి చేయాలని బజరంగ్దళ్ రాష్ట్ర కన్వీనర్ శివరాములు పోలీసు అధికారులకు సూచించారు. బజరంగ్దళ్ ఆధ్వర్యంలో వీర హనుమాన్ విజయ యాత్ర హిందూ శక్తిని ప్రదర్శిస్తుందని చెప్పారు. శుక్రవారం ఉదయం గౌలిగూడ హనుమాన్ నుండి నారాయణగూడ, ఆర్టీసీ క్రాస్ రోడ్, అశోక్ నగర్, సికింద్రాబాద్ మీదుగా తాడుబండ హనుమాన్ మందిర్ వరకు రూట్ మ్యాప్ పరిశీలిస్తామని చెప్పారు. ఈ విషయాలపై కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి తో పాటు, జాయింట్ కమిషనర్ విక్రమ్ సింగ్ మాన్ కూడా సానుకూలంగా స్పందించారు. వివిధ అంశాలపై కమిషనర్ గారికి వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో బజరంగ్దళ్ రాష్ట్ర కన్వీనర్ శివరాములు, విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ప్రచార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి, భాగ్యనగర్ విభాగ్ కార్యదర్శి వీరేశలింగం, బజరంగ్ దళ్ నాయకులు శ్రీకాంత్, రాహుల్, అఖిల్ పాల్గొన్నారు.

# బిజెపితోనే చేవెళ్ల అభివృద్ధి : కొండా

హైదరాబాద్,మేజర్ న్యూస్, భారతీయ జనతా పార్టీతోనే చేవెళ్ల నియోజకవర్గం అభివృాద్ధి సాధ్యమన్నారు ఆ పార్టీ లోక్ సభ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి. గురువారం మీడియాతో మాట్లాడిన ఆయన చేవెళ్ల అభివృాద్ధిపై తనకున్న రోడ్డు మ్యాప్ ను వివరించారు. గతంలో తాను ఎంపీగా ఉన్నప్పుడు చేవెళ్ల అభివృాద్ధికి ఎంతో కృాషి చేశానని చెప్పారు. సుమారు 200 కోట్ల రూపాయల నిధులతో నియోజకవర్గం లోని ప్రతి గ్రామంలో అభివృాద్ధి పనులు చేపట్టానన్నారు. సర్పంచులకు నేరుగా నిధులు ఇప్పించడం ద్వారా గ్రామాల అభివృాద్ధి చెందాయి అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి స్కూల్ ని డెవలప్ చేసింది తానేనని అన్నారు. సిట్టింగ్ ఎంపీగా రంజిత్ రెడ్డి నియోజకవర్గానికి ఏం చేశారో చెప్పాలని కొండా విశ్వేశ్వర్ రెడ్డి సవాల్ చేశారు. తాను ఎంపీగా ఉన్న కాలంలోనే తాండూర్ రాయికి జీఎస్టీ ని 18 నుంచి 5 శాతానికి తగ్గించిన విషయాన్ని గుర్తు చేశారు. తాండూర్ కంది పప్పుకు జియోగ్రాఫికల్ ఇండికేషన్ ఇవ్వాలని ఢిల్లీ స్థాయిలో మొదటిసారి గళమెత్తింది తానేనని ఆయన చెప్పారు. తన పదవీకాలం అయిపోయాక తాండూరు కందిపప్పుకు జియో ట్యాగ్ వచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడం ద్వారా కోటిపల్లి డెవలప్ మెంట్ కు 100 కోట్ల రూపాయలు తీసుకు రాగలిగానని కొండా విశ్వేశ్వర్ రెడ్డి చెప్పారు. త్వరలోనే శంకర్ పల్లి వరకు ఎంఎంటిఎస్ సర్వీస్ ల పొడిగింపునకు కృాషి చేస్తానని ఆయన తెలిపారు. దేశ అభివృాద్ధికి సాహసోపేత నిర్ణయాలు తీసుకోవడంలో భారతీయ జనతా పార్టీ ముందుంటుందన్నారు కొండా విశ్వేశ్వర్ రెడ్డి. పారిశ్రామిక బ్యాంకింగ్ రంగంలో నరేంద్ర మోడీ తీసుకున్న సాసోపేతమైన నిర్ణయాలు దేశ అభివృాద్ధికి కీలకంగా మారాయి అన్నారు. ఇవాళ ప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ పిలవడానికి ఆ నిర్ణయాలే కారణమని కొండా విశ్వేశ్వర్ రెడ్డి చెప్పారు. బిజెపి నేతృాత్వంలోని కేంద్ర ప్రభుత్వ విధానాల వల్లే ఎప్పుడూ నష్టాల్లో ఉండే కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు ఇవ్వాలా లాభాల్లో నడుస్తున్నాయి ఆయన గుర్తు చేశారు.



నియోజకవర్గ అభివృాద్ధి కోసం నిస్వార్థంతో పనిచేస్తున్న తనకే చేవెళ్ల ప్రజలు పట్టం కడతారని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయడం ద్వారా చేవెళ్ల ప్రజలు తనతోపాటు నరేంద్ర మోడీని కూడా ఆశీర్వదిస్తారని ఆయన చెప్పారు. ఈ మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే చేవెళ్ల బిజెపి కన్వీనర్ కేఎస్ రత్నం, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ది డికోవాల్ 3డి వాల్ ప్యానెల్స్ స్టోర్ ప్రారంభం





హైదరాబాద్ మేజర్ న్యూస్ : మణికొండలో గురువారం ది డికోవాల్ సంస్థ ఏర్పాటుచేసిన 3డి వాల్ ప్యానెల్స్ స్టోర్ ను సినీ నటి దివీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నగరం లో ప్రపంచ స్థాయి నిర్మాణాలు అబ్బుర పరుస్తున్నాయి. వివిధ దేశాల్లో షూటింగ్ లలో పాల్గొనేందుకు వెళ్ళినప్పుడు కనిపించే ఇంటీరియర్ వర్క్స్ మనదగ్గర కూడా ఉంటే బాగుండు అని అనిపిస్తుండే అని కానీ ఇప్పుడు హైదరాబాద్ లో దేశంలో అన్ని నగరాలకు మించి నిర్మాణాలు జరుగుతున్నాయని, అబ్బురపరిచే ఇంటీరియర్ వర్క్స్ కనిపిస్తున్నాయని. 3డి వాల్స్ ను తొలిసారిగా తాను హైదరాబాదులో చూస్తున్నానని చాలా సంతోషంగా ఉందని ఇటువంటి కొత్త టెక్నాలజీని నగరవాసులకు పరిచయం చేయడం మంచి పరిణామం అని అన్నారు. మూస పద్ధతుల్లో వాల్స్ నీ చూసేవారికి ఈ త్రీడి డేకోవాల్స్ సరికొత్త అనుభూతినిస్తాయని అన్నారు. సంస్థ వ్యవస్థాపకులు ఎల్ల శ్రీకాంత్ చౌదరి, లక్ష్మి రెడ్డి మాట్లాడుతూ మార్కెట్లో లభించే పిఒపి కాకుండా సహజ సిద్ధంగా లభించే జిప్సమ్ మెటీరియల్ తో ఈ వాల్ ప్యానెల్స్ ను తయారు చేస్తామని అన్నారు. ఇవి ఎన్విరాన్ మెంటల్ ఫ్రెండ్లీతోపాటు వందేళ్లకు పైగా మన్నికగా ఉంటాయని అన్నారు. మనకు నచ్చిన డిజైన్లతో నచ్చినట్టుగా వీటిని రూపొందించుకునే వెసులుబాటు ఉందన్నారు. ఇది దేశంలోనే తొలి స్టోర్ అని త్వరలోనే మిగతా నగరాలు కార్యకలాపాలు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్శకులు శ్రీరామ్ ఆదిత్య, శ్రీ హర్ష తదితరులు పాల్గొన్నారు.



# బర్మా బర్మాలో థింగ్యాన్ ఫెస్టివల్ యొక్క రుచులు

**ర ఏప్రిల్ 11- మే 19, 2024 వరకు మా ప్రత్యేక, పరిమిత-ఎడిషన్, పండుగ మెనూతో బర్మీస్ నూతన సంవత్సరాన్ని ఆస్వాదించండి**

హైదరాబాద్, మేజర్ న్యూస్: బర్మా బర్మా, భారతదేశంలోని ఏకైక బర్మీస్ స్పెషాలిటీ రెస్టారెంట్, టీరూమ్, థింగ్యాన్ – బర్మీస్ న్యూ ఇయర్, హార్వెస్ ఫెస్టివల్ వేడుకలకు మిమ్మల్ని స్వాగతించింది. ముంబై, ఢిల్లీ ఎన్సీఆర్, బెంగళూరులోని మా రెస్టారెంట్లలో భోజనం చేయడానికి మాత్రమే ఏప్రిల్ 11 – మే 19, 2024 వరకు ఆఫర్లో ఉన్న మా పరిమిత ఎడిషన్, థింగ్యాన్ ఫెస్టివల్ మెనూ నుండి బర్మీస్ హోమ్–స్టైల్, పండుగ వంటకాలు మరియు రిఫష్ పానీయాలతో కూడిన విలాసవంతమైన భోజనాన్ని ఆస్వాదించండి. కోల్కతా, హైదరాబాద్, అహ్మదాబాద్. థింగ్యాన్ – వాటర్ ఫెస్టివల్ అని కూడా పిలుస్తారు, ఇది నీటిని చిమ్మడం, శుద్ధి చేయడం మరియు పాతవాటిని కడగడం వంటి ఉల్లాసభరితమైన చర్య ద్వారా వర్గీకరించబడుతుంది.

## రాముల వారి కళ్యాణం మహోత్సవంలో బీజేపీ నాయకులు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: శ్రీరామ నవమి సందర్భంగా సీతాఫలమండి డివిజన్ ఇందిరానగర్ కాలనీలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేప నాయకులు మేకల సారంగపాణి, రాచమల్ల కృష్ణమూర్తి, కనకట్ల హరి, అంబాల రాజేశ్వర రావు, హనుమంతు ముదిరాజ్, శ్రీధర్ రావు, రామువర్మ, ముఠా గణేష్, సురేష్ ముదిరాజ్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పార్సీగుట్ట న్యూ అశోక్ నగర్ హనుమాన్ ఆలయంలో ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: పార్సీగుట్ట న్యూ అశోక్ నగర్ హనుమాన్ దేవాలయం ఆధ్వర్యంలో శ్రీరామ నవమి సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సీతారాం కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానికులు, బసీ వాసులు, భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ సాయిబాబా సమేత శ్రీ బాలాంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా సీతారామ కల్యాణ వేడుకలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: శ్రీ సాయిబాబా సమేత శ్రీ బాలాంజనేయ స్వామి దేవాలయం ఆలయ వ్యవస్థాపకులు, చైర్మన్, నాగులూరి సాయిబాబా ఆధ్వర్యంలో శ్రీ రామ నవమి సందర్భంగా సీతారాముల కల్యాణ మహోత్సవం వేద మంత్రాల నడుమ ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, భక్తులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## అశోక్ సేవా సంఘం ఆధ్వర్యంలో నూతన హనుమాన్ విగ్రహం



సీతాఫలమండి, మేజర్ న్యూస్: హనుమాన్ జయంతి ఉత్సవ సమితి (సికింద్రాబాద్) ఆధ్వర్యంలో పార్సిగుట్ట అశోక్ సేవ సంఘం ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాల సందర్భంగా నూతన హనుమాన్ విగ్రహాన్ని తీసుకువస్తున్న భక్తులు.

## స్వతంత్ర అభ్యర్థుల్నే గెలిపించాలి : 'తెలుగురాజ్యం' గోపరాజు రవి



ముషీరాబాద్,మేజర్న్యూస్ : రాజకీయపార్టీలు కార్పొరేట్ సంస్థలుగా మారిపోయాయని శ్రీతెలుగు రాజ్యం వ్యవస్థాపకులు గోపరాజు రవి ఆగ్రహం వ్యక్తం చేసారు.రాజకీయ పార్టీలు పెట్టుబడి పెట్టి లాభార్జన పొందుతున్నాయన్నారు.రాజకీయ పార్టీలకు కాకుండా స్వతంత్రంగా పోటీచేస్తున్న అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. ఇండిపెండెంట్ అభ్యర్థులకు ప్రజాప్రతినిధులగా ఎన్నుకుని చట్టసభల్లోకి పంపాలని ఆయన విజ్ఞప్తి చేసారు.పార్టీపేరుతో దోచుకోకుండా మీ మధ్యనే ఉంటూ మీ కు అందుబాటులో ఉండే స్వతంత్ర అభ్యర్థులను గెలిపించాలని పేర్కొన్నారు.తెలుగువాడు ఢిల్లీలో జెండా పాతాలిగాని ఢిల్లీ నుంచి వచ్చినవాడికి ఇక్కడ జెండా పాతే అవకాశం ఇవ్వొదని కోరారు.మన ఆదాయం వ నరులను కాపాడుకోవాలంటే స్థానికుడికే ఓటు వేయాలని డబ్బుకు ప్రాధాన్యత ఇవ్వొదని అన్నారు.ఇప్పటికే తెలుగురాష్ట్రాలు చీలిపోయాయని కానీ నాయకులకు పదవులు వచ్చాయని ఆగ్రహం వ్యక్తం చేసారు గోపరాజు రవి.

## ఎన్నికల సంఘం నిబంధనల మేరకు అభ్యర్థుల ఎన్నికల ఖర్చులు ఉండాలి

**జిల్లా కలెక్టర్ ఎస్పీలతో సమావేశమైన జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల వ్యయ పరిశీలకులు మోతీ లాల్. ఎస్ . షీలే ఐఆర్ఎస్**

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు చేసే ప్రతి పైసా ఖర్చు లెక్క చూపాల్సిందేనని జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల వ్యయ పరిశీలకులు, ఐఆర్ఎస్ అధికారి మోతీ లాల్. ఎస్ . షీలే అన్నారు. గురువారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి క్రాంతి వల్లూరు, జిల్లా ఎస్పీ రూపేష్ ,ఎన్నికల వ్యయ పరిశీలకులు, నోడల్ అధికారులకు ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అధికారులు ఈ సందర్భంగా జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎన్నికల వ్యయ పరిశీలకులకు వివరించారు. జిల్లాలోని బార్డర్ చెక్పోస్టులు అంతర్రాష్ట చెక్పోస్టులు వివరాలను జిల్లా ఎస్పీ వివరించారు చెక్ పోస్టుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ఆన్లైన్ వెబ్ కాస్టింగ్ , నెట్ కాస్టింగ్ జరుగుతున్నది అన్నారు ఎంసీఎంసీ ఎన్నిపీ కేంద్రాలను ఎన్నికల జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల వ్యయ పరిశీలకులు మోతీ లాల్. ఎస్ . షీలే పరిశీలించారు. సోషల్ మీడియాలో దినపత్రికలలో టీవీ ఛానల్ లో వచ్చే ప్రతి ప్రకటనలను నమోదు చేయాలని అధికారులు ఆదేశించారు నిబంధనలను అతిక్రమిస్తే వాటిని క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు ఎంసీఎంసీ ద్వారా నిర్వహించే పేడ్ న్యూస్ రాజకీయ ప్రకటనల అనుమతులు ఏ విధంగా ఇస్తున్నారు అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఎంసీఎంసీ నమోదు చేస్తున్న రిజిస్టర్లను పరిశీలించారు. ఎం సి సి సెంటర్లో ఎన్నికల నిబంధనలు అతిక్రమణల కేసులు వివరాలు ఎఫ్ఐఆర్ బుక్ చేసిన కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎఫ్ ఎస్ టి,ఎస్ ఎస్ టి ల ద్వారా జప్తు చేసిన డబ్బుల వివరాలను, గ్రీవెన్స్ కమిటీ ద్వారా విడుదల చేసిన నగదు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల్లో పోటీ చేసే ప్రతి అభ్యర్థి ఎన్నికల ఖర్చు వివరాలు ప్రత్యేక రిజిస్టర్లు నమోదు చేయాలన్నారు. సి విజిల్ ద్వారా వచ్చిన ఫిర్యాదులు 100 నిమిషాలలో పరిష్కరించాలన్నారు. 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా వచ్చిన ఫిర్యాదులు తక్షణమే స్పందించి పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల ఖర్చు వివరాలను షాడో టీం లను ఏర్పాటుచేసి ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. వీడియో చిత్రీకరించాలని ఆదేశించారు సభలు సమావేశాలు సందర్భంగా ఏర్పాట్లు ర్యాలీలు ఇతర ఖర్చుల వివరాలను షాడో టీంలు ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. అభ్యర్థుల ఖర్చు రిజిస్టర్లతో అధికారులు నమోదు చేసిన వివరాలు సరి చూడాలన్నారు. ఓటర్ల ను ప్రభావితం చేసే విధంగా అభ్యర్థులు డబ్బులు ఖర్చు చేయడం ఇతర బహుమతులు ఇవ్వడం మద్యం పంపిణీ చేయడం లాంటి వివరాలను 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా, సి విజిల్ యాప్ ద్వారా వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని తెలిపారు. ఈ సమావేశంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ మాధురి, డి ఆర్ ఓ పద్మజా రాణి, ట్రైనీ కలెక్టర్ మనోజ్, ఎన్నికల నోడల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## నకిలీ పత్రాలతో భూమి రిజిస్ట్రేషన్



రామచంద్రపురం మేజర్ న్యూస్ తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని కొల్లూరు గ్రామంలో నకిలీ డాక్యుమెంట్ సృష్టించి ఇతరులకు భూమి రిజిస్ట్రేషన్ చేసిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్న కొల్లూరు పోలీసులు బుధవారం మేం తరలించారు వివరాలు ప్రకారం హైదరాబాదులో నివాసముండే మనోజ్ కుమార్ జైన్ అనే వ్యాపారి కొల్లూర్ గ్రామంలోని సర్వేనెంబర్ 177లో 2.27 గుంటల భూమికి సంబంధించిన యజమానులు గతంలో భూమిని ఇతరులకు గ్రహించారు అయితే హానిలో మాత్రం భూ యజమాని పేరు మార్పు జరగపోవడంతో ఈ విషయం గ్రహించిన మనోహర్ కుమార్ జైన్ ఇదేవిధంగా భావించి పహానిలో పేర్లు మారుస్తున్నారని కుటుంబ సభ్యులతో కుమ్మక్కై నకిలీ డాక్యుమెంట్ సృష్టించి ఆ భూమిని 2006లో తన పేరు పైన రీసన్ చేయించుకున్నాడు అయితే ఏదైతే భూమిని రిజిస్ట్రేషన్ చేసుకున్నాడో అ భూమి రికార్డులో మాత్రమే ఉంది ఫిజికల్ గా లేదు డాక్యుమెంట్లు చూపించి 2023లో కామెడీ రియాల్టీ ప్రైవేట్ లిమిటెడ్ సమస్త కు అదే సర్వే నెంబర్లు లోని ఇతర భూమి హద్దుల్లో చూపించి విక్రయించాడు అయితే ఆ భూమిని కొనుగోలు చేసిన కమిటీ రియాల్టీ సంస్థ వారు మనోజ్ కుమార్ భూ హద్దుల ప్రకారం సుభాష్ గౌడ్ అనే వ్యక్తి సంబంధించిన భూమి చుట్టూ ప్రహరీ గోడ నిర్మించారు ఈ విషయం తెలుసుకున్న సుభాష్ గౌడ్ కొల్లూరు పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేశారు కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణలో భాగంగా మనోజ్ కుమార్ జై ని అదుపులోకి తీసుకొని వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు రిమాండ్ కు తరలించారు ఇదిలా ఉంటే ఎవరైతే లేని హద్దులు చూపించిన ఉన్న హద్దులు కాకుండా మరొకరిని అదులు చూపించిన చట్ట ప్రకారం శిక్షహారులని ఇన్స్పెక్టర్ తెలిపారు

## పట్టణ శ్రీ రామ కళామందిరంలో సీత రాములు కళ్యాణమహోత్సవం

# శ్రీరాముని జీవితం ఆదర్శనీయం..!

**- పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు తూర్పు నిర్మల జగ్గారెడ్డి**
**- మున్సిపల్ చైర్ పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్**



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : శ్రీరాముని జీవితం ఆదర్శనీయమని, శ్రీరాముని బాటలో ప్రజలంతా సాగాలని, మళ్లీ దేశం అంత శ్రీరామరాజ్యం కావాలని మున్సిపల్ చైర్ పర్సన్ అపర్ణ పాటిల్ అన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు తూర్పు నిర్మల జగ్గారెడ్డి ఈ సందర్భంగా శ్రీరామనవమిని పురస్కరించుకొని సదాశివపేట పట్టణ శ్రీ రామ కళామందిరంలో జరిగిన వేడుకల్లో వారు పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మానవ అవతారం ఎత్తిన శ్రీరాముడు నడిచిన దారి, నమ్ముకున్న ధర్మం, ఆయన గుణగణాలతో మహా విష్ణువు ఏడవ అవతారంగా ప్రసిద్ధి చెందాడన్నారు. పితృ వాక్య పరిపాలనకు తండ్రి దశరథుడి మాటకు కట్టుబడి శ్రీ రాముడు అయోధ్య రాజ్యాన్ని వదిలి అరణ్యవాసం వెళ్లారని, అస్తులు, అధికారం, రాజభోగాలు ముఖ్యం కాదు, విలువలే ప్రధానమని ఆయన జీవితం చాటుతుందన్నారు. శ్రీరాముడు తన రాజ్యంలోని ప్రజలను తన కన్నబిడ్డల్లా, తన కంటిపాపల్లాగా చూసుకున్నాడని, వారి శ్రేయస్సు కంటే తన వ్యక్తిగత జీవితం, తన



ఆనందం గురించి ఎప్పుడూ ఆలోచించ లేదన్నారు. అందుకే శ్రీ రామరాజ్యం కావాలని ప్రజలు కోరుకుంటారన్నారు. శ్రీ రాముని బాటలో ప్రజలంతా సాగాలని కోరారు. సీతా రాముల ఆశీస్సులతో తెలంగాణ ప్రజలు నియోజకవర్గంలోని ప్రజలు సుఖ శాంతులతో వర్ధిల్లాలని కోరుకున్నారు. కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థం ప్రసాదములు మరియు అన్న ధాన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్ కౌన్సిలర్లు సాతాని శ్రీశైలం ఆకుల శివకుమార్ పిల్లోడి విశ్వనాథ్ కంది కృష్ణ మునిపల్లి సత్యనారాయణ చిరు కోడూరు శరత్ డాకూరు అశోక్ మున్సిపల్ సిబ్బంది మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కేంద్ర బలగాలతో సిఐ అధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిన పోలీసులు



మిరుదొడ్డి , మేజర్ న్యూస్ : లోక్ సభ ఎన్నికల దృష్ట్యా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గురువారం రోజున మండల కేంద్రంలో దుబ్బాక సి ఐ శ్రీనివాస్ అధ్వర్యంలో కేంద్ర బలగాలతో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం సి ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లొంగరాదని పేర్కొన్నారు.ఓటు విషయంలో బెదిరింపులు వస్తె స్థానిక పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేయాలనీ అన్నారు. ప్రచారాలకు అడ్డు పడరాదనీ చెప్పారు. ఓటు వజ్రాయుధమని ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు ద్వారా ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవడంలో ఓటు యొక్క ప్రాధాన్యత చాలా గొప్పదని తెలిపారు. మద్యానికి డబ్బులకు మరే ఇతర వస్తువులకు బానిసలు కావద్దని, నచ్చిన మెచ్చిన అభ్యర్థికి నిజాయితీగా, నిర్భయంగా ఓటు వేసి ఓటింగ్ శాతాన్ని పెంచాలని సూచించారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిపించడానికి అన్ని రకాల ప్రణాళికలు తయారు చేయడం జరిగిందన్నారు. గ్రామాలలో ఏ పార్టీ వారు వచ్చి ప్రచారం చేసిన అడ్డుకోవద్దని ప్రజాస్వామ్య దేశంలో ఎవరైనా ప్రచారం చేసుకోవచ్చుని నచ్చిన మెచ్చిన వ్యక్తికి ఓటు వేయండి కానీ ప్రచారాన్ని మాత్రం అడ్డుకోవద్దని అడ్డుకున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల సంఘం ప్రవర్తన నియమావళి కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు. భారత ఎన్నికల సంఘం నూతనంగా ప్రవేశ పెట్టిన సీ–విజిల్ యాప్ ఎన్నికల పోటీచేసే అభ్యర్థులు కానీ, అభ్యర్థులకు సంబంధించిన వ్యక్తులు కానీ ఓటు వెయ్యమని ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన, డబ్బులు ఆశ చూపి ప్రలోభ పెట్టినా, మద్యం డబ్బులు ఓటర్లకు సరఫరా చేసిన, ఎలాంటి నేరపూరిత చర్యలకు దిగిన, ఎన్నికల సంఘం నియమావళికి విరుద్ధంగా వ్యవహరించిన, అల్లర్లు, గొడవలకు పాల్పడిన వెంటనే గ్రామాల ప్రజలు యువకులు స్పందించి ఫోటోలు వీడియో తీసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ ఐ పరశురాం, దుబ్బాక ఎస్ ఐ, అక్బర్ పేట/ భూంపల్లి ఎస్ ఐ లతో పాటు సుమారు 50 మంది పోలీసులు, కేంద్ర బలగాలు పాల్గొన్నాయి.

## వాటర్ ట్యాంకర్లు బీరప్ప బస్తికి రావడం లేదు

జిన్నారం మేజర్ న్యూస్:నీటి సరఫరా చేసే టాంకర్లపై ప్రజలు గుర్తించే విధంగా మున్సిపాలిటీ పేరు ఏర్పాటు చేయాలని బొల్లారం మున్సిపల్ మాజీ వార్డ్ మెంబర్ టి.భాస్కర్ అధికారులను కోరారు. బుధవారం బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో నీటి ఎద్దడి సమస్యను తీర్చేందుకు ఏర్పాటుచేసిన రెండు వాటర్ ట్యాంకర్లపై మున్సిపాలిటీ పేరు లేకపోవడంతో ట్యాంకార్లను మాజీ వార్డ్ మెంబర్ టి.భాస్కర్ అడ్డుకొని నిలదీశారు. ప్రైవేట్ వ్యక్తులు నీటి సరఫరా చేస్తుండడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ నుంచి వచ్చే ట్యాంకర్లపై పేరుతో పాటు ఉచిత నేటి సరఫరా అని ఉంటేనే ప్రజలు గుర్తిస్తారని లేనియెడల ప్రైవేటు వ్యక్తులు నీటిని అమ్ముకోవడం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు బొల్లారం మున్సిపాలిటీ అధికారులు లోకల్ వాటర్ సప్లై చేయడంలో విఫలమయ్యారని వాడుకోవడానికి కనీసం నీటి వసతి లేదని మంజీరా వాటర్ కూడా 15 రోజులకు ఒకసారి వస్తుందని అసలే వేసవికాలం కనీసం వార్డ్ వార్డులో బోర్లు ఏపిస్తే నేటి సమస్య తీరుతుందని మున్సిపల్ కమిషనర్ వెంటనే స్పందించి నీటి సమస్య తీర్చాలని లేనియెడల మున్సిపల్ ఆఫీస్ ముట్టడిస్తామని అన్నారు ఉచిత నీటి సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ అదేశాలు ఉన్న మున్సిపల్ అధికారులు స్పందించట్లేదని అన్నారు. ఎన్నికలవేళ రాజకీయాలు చేయొద్దంటూ మాజీ వార్డ్ మెంబర్ భాస్కర్ హెచ్చరించారు. ఈ వ్యవహారంపై మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి తగు విధంగా చర్యలు తీసుకోవాలని మాజీ వార్డ్ మెంబర్ భాస్కర్ డిమాండ్ చేశారు.